ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 36 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 19 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# చార్మినార్ సమీపంలో అగ్ని ప్రమాదం



## 17కు చేరిన మృతుల సంఖ్య.. 8 మంది చిన్నారులే

**హైదరాబాద్, మే 18 (ప్రభాత ఉదయం):**

చార్మినార్ సమీపంలోని మీర్‌చౌక్ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 17కు పెరిగింది. ఆదివారం తెల్లవారుజామున మీర్‌చౌక్‌లోని గుల్జార్‌హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో 17 మంది మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపుచేశారు. గాయపడినవారిని మలక్‌పేట యశోద, హైదర్‌గూడ అపోలో, డీఆర్‌డీఎల్ అపోలో, ఉస్మానియా, నాంపల్లి కేర్ హాస్పిటళ్లకు తరలించారు. ఘటనా స్థలంలోనే ముగ్గురు మరణించగా, మిగిలినవారు దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారు.

**మృతులు..**

అగ్నిప్రమాదంలో మరణించినవారిని ఆరుషి జైన్ (17), షీతల్ జైన్ (37), సుమిత్ర (65), మున్ని బాయి (72), ప్రథమ్ (13), అభిషేక్ మోడీ (30), రాజేంద్ర కుమార్ (67), ఇరాజ్ (2), ప్రియాన్షి (6), హర్షలి గుప్తా (7), ఇదిక్కి (4), అన్య (3), పంకజ్ (36), వర్ష (35), రజని అగర్వాల్ (32), రిషభ్ (4), ప్రీతం అగర్వాల్ (1)గా గుర్తించారు.

**ముఖ్యమంత్రి ఆరా..**


గుల్జార్ హౌస్ ..మిగతా 2లో

## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

పాతబస్తీ మృతుల కుటుంబాలకు భారీ పరిహారం 2

## మిస్సైళ్ల వర్షం

### హమాస్ చీఫ్‌ను మట్టుబెట్టిన ఇజ్రాయెల్



**న్యూఢిల్లీ, మే 18 (ప్రభాత ఉదయం):**

హమాస్, హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపులపై వరుసబెట్టి దాడులు సాగిస్తూ వస్తోన్న ఇజ్రాయెల్ మరో పురోగతిని సాధించింది. హమాస్ చీఫ్ కమాండర్‌ను హతమార్చింది. అతని మృతదేహాన్ని గుర్తించినట్లు సౌదీ అరేబియాకు చెందిన న్యూస్ అవుట్ లెట్ అల్- హదత్ తెలిపింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ..మిగతా 2లో

### పాకిస్తాన్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాది


## సైఫుల్లా ఖలీద్ హతం

### ఇంట్లో నుంచి బయటకు రాగానే..



**న్యూఢిల్లీ, మే 18 (ప్రభాత ఉదయం):**

లష్కరే తోయిబా కీలక ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ పాకిస్తాన్‌లో హతమయ్యాడు. సింధ్ ప్రావిన్స్‌లో గుర్తుతెలియని దుండగులు లష్కరే తోయిబా టాప్ కమాండర్ రజౌల్లా నిజామాని అలియాస్ అబూ సైఫుల్లా ఖలీద్‌ను కాల్చిచంపారు. సింధ్ ప్రావిన్స్‌లోని మట్లీ నగరంలోని ఫాల్కారా చౌక్ సమీపంలో అతన్ని చంపినట్లు పాక్ అధికారులు తెలిపారు. అతను తన ఇంటి నుండి బయటకు రాగానే.. ..మిగతా 2లో



### బంగ్లాదేశ్‌కు

## భారత్ షాక్

### ఆ దేశ దిగుమతులపై ఆంక్షలు ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ, మే 18 (ప్రభాత ఉదయం):**

భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకునే సరకులపై బంగ్లాదేశ్ గత నెల ఆంక్షలు విధించిన నేపథ్యంలో కేంద్రం గట్టిగా బదులిచ్చింది. బంగ్లాదేశ్ దిగుమతులపై ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బంగ్లాదేశ్ తయారీ రెడీమేడ్ దుస్తులు, శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, కార్బొనేటెడ్ డ్రింక్స్, పత్తి, నూలు వ్యర్థాలు, ప్లాస్టిక్, పీవీసీ వస్తువులు, కలప ఫర్నీచర్ వంటి దిగుమతులపై భారత్ ఆంక్షలు విధించింది. వీటిని అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరం, బంగాల్‌లోని సరకు రవాణా, సమీకృత తనిఖీ కేంద్రాల నుంచి ఇకపై అనుమతించరు. కేవలం కోల్‌కతా, ముంబయిలోని ..మిగతా 2లో

## మందుబాబులకు షాక్

### తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు!



**హైదరాబాద్, మే 18 (ప్రభాత ఉదయం):**

మందుబాబులకు రేవంత్ సర్కారు షాక్ ఇచ్చింది. ఇటీవల బీర్ల ధరలను పెంచిన ప్రభుత్వం తాజాగా మద్యం ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. విస్కీ, బ్రాందీ క్వార్టర్‌పై రూ.10, ఆఫ్ బాటిల్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 చొప్పున పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదివారం సర్క్యులర్ జారీ చేసింది. పెరిగిన ధరలు ఈ నెల 19 నుంచి అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, చీప్ లిక్కర్ ధరలు ఎలాంటి మార్పులుండవని పేర్కొంది.మద్యం ధరల పెంపుపై మందుబాబులో మండిపడుతున్నారు. అయితే, ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం మద్యం ధరలను సవరించినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. వేసవికి ముందు ఫిబ్రవరిలో బీర్ల ధరలు ఒకేసారి 15శాతం పెంచారు. రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు ఎక్సైజ్‌శాఖ ధరల పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ప్రభుత్వం బీర్ల ధరలను సవరించింది. ఇదిలా ఉండగా.. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది బీర్ల అమ్మకాలు భారీగా పెరిగాయని ఎక్సైజ్‌శాఖ పేర్కొంది. గత నెలలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల వరకు ఆదాయం వచ్చింది.

## విజయనగరంలో విషాదం

### కారులో ఊపిరి ఆడక నలుగురు చిన్నారుల మృతి 3





### నిర్మాతలకు బిగ్ షాక్

## థియేటర్లు బంద్

**హైదరాబాద్, మే 18 (ప్రభాత ఉదయం):**

తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు బంద్ కాబోతున్నాయి. జూన్ 1 నుంచి థియేటర్లని బంద్ చేయబోతున్నట్టు ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించడం సాధ్యం కాదని, పర్సంటేజ్ ప్రకారంగా చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ రోజు ఆదివారం హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఎగ్జిబిటర్లకి, డిస్ట్రిబ్యూటర్లకి మధ్య చర్చలు జరిగాయి. తమకు పర్సంటేజ్ ప్రకారం చెల్లించాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. దీనికి డిస్ట్రిబిటర్లు ఒప్పుకోవడం లేదు. దీంతో జూన్ 1 నుంచి థియేటర్ల బంద్‌కి ఎగ్జిబిటర్లు పిలుపు నివ్వడం గమనార్హం. ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మెన్ దిల్‌రాజు, నిర్మాత సురేష్ బాబుతోపాటు పలువురు నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఇందులో పాల్గొన్నారు. అద్దె పద్ధతిలో చెల్లింపులు చేయడం వల్ల తమకు వర్కౌట్ కావడం లేదని ఎగ్జిబిటర్లు అంటుంటే, పర్సంటేజీ ప్రకారం చెల్లించలేమని డిస్ట్రిబిటర్లు తెగేసి చెబుతున్నారు. ఇది నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజా సమావేశంలో ఈ పర్సంటేజీ, ప్రభుత్వ విధానాలపై చర్చలు జరిగాయి. ఈ విషయంలో నిర్మాతలకు లేఖలు రాయాలని నిర్ణయించారు. గతంలో తెలంగాణ ఎగ్జిబిటర్లు పర్సంటేజీ ప్రకారంగా ఓ నిర్ణయం ..మిగతా 2లో

# విద్యుత్ మీటర్ల వద్ద షార్ట్ సర్క్యూట్



## చార్మినార్ సమీపంలో అగ్ని ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

అగ్నిప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఫైర్ విభాగం చేపడుతన్న చర్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. గాయపడిన వారిని వెంటనే హాస్పిటల్స్‌కు తరలించి మెరుగైన వైద్య సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. బాధితులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద ఘటనపై హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆరా తీశారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని సూచించారు.

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం**

దీంతో అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రమాద కారణాలపై అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, సౌత్‌జోన్ డీసీపీ స్నేహా మిశ్రా నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉదయం 6.16 గంటల సమయంలో ఫైర్ సిబ్బందికి సమాచారం అందిందని చెప్పారు. వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారని మంటలను ఆర్పేశారు. అగ్నిప్రమాదంలో 17 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారని వెల్లడించారు. వారిలో ఎక్కువ మంది మరణించారని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామన్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సీఎం ఆదేశారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు. అగ్ని ప్రమాదంలో కుట్ర కోణం లేదని, ప్రమాద వశాత్తు జరిగిందని చెప్పారు. ఏ అధికారి నిర్లక్ష్యం చేయకుండా ప్రమాద తీవ్రతను తగ్గించారు. చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. చనిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం సంతాపం తెలుపుతున్నది. ఘటనలో 17 మంది ఉన్నారని, ఎంతమంది చనిపోయారనేది అధికారికంగా తెలియాల్సి ఉందని చెప్పారు.



## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు మోదీ. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారం అందిస్తామని స్పష్టం చేశారు ప్రధాని మోదీ. కాగా పాత బస్తిలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో .. మృతుల సంఖ్య 17కి చేరింది. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఉస్మానియా ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ విచారణ చేస్తున్నారు.




పిల్లలను కాపాడిన అగ్ని మాపక సిబ్బంది




అగ్ని ప్రమాదం సంభవించిన ఇళ్లు..

## 50 మందిని కాపాడిన చాంద్రాయణగుట్ట అగ్ని మాపక సిబ్బంది

బుద్వేల్, మే 18(ప్రభాత ఉదయం): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మైలార్ దేవుపల్లి మొగల్స్ కాలనీ ప్రాంతంలోని మూడంతస్తుల ఇంటిలో మంటలు దట్టమైన పొగలు చెలరేగాయి . ఆదివారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొగల్ కాలనీ ప్రాంతానికి చెందిన షేక్ మాజీద్( 45) మూడంతస్తుల భవనాన్ని నిర్మించాడు. మాజీతోపాటు మరో ఏడు కుటుంబాలు ఈ ఇంట్లో అద్దెకు ఉంటున్నాయి శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసిన ప్రాంతంలో షాట్ సర్క్యూట్ ఏర్పడింది. ఈ సంఘటనతో మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించాయి. ఈ మంటల దాటికి గ్రౌండ్ ఫ్లోర్ లో ఇంటి యజమాని ఏర్పాటు చేసుకున్న పాత ఫర్నిచర్ తో పాటు ఇతర వ్యర్థాలకు మంటలు వ్యాపించాయి. మంటలు ఎగిసిపడుతుండడంతో పాటు పొగలు వ్యాపించడంతో మూడు అంతస్తుల లోని దాదాపు 50 మంది చిన్న పెద్దలు బయటికి వచ్చేందుకు మార్గం లేకుండా పోయింది. దీంతో వారంతా పై అంతస్తులోని టెర్రస్ పైకి వెళ్లారు. స్థానికులు విషయాన్ని గమనించి ఉప్పర్ పల్లి లోని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు ఫైట్స్ సిబ్బంది అప్పటికే పాతబస్తీలో జరిగిన అగ్ని ప్రమాదం ప్రాంతానికి వెళ్లడంతో విషయాన్ని చంద్రాయన్ గుట్ట ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించారు వెంటనే స్పందించిన ఫైర్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆపి పై అంతస్తులు చిక్కి ఉన్న 50 మందిని సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు దీంతో వారందరికీ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. ఫైర్ సిబ్బంది చాకచక్యంగా మొదట చిన్నారులను అనంతరం వృద్ధులను బయటికి తీసుకువచ్చారు. మొదట గ్రౌండ్ ఫ్లోర్లో మంటలు ఉండడంతో వాటిని ఆర్పి మొదటి అంతస్తులోకి చేరారు సురక్షితంగా ఫైర్ సిబ్బంది వారందరిని బయటకు తీసుకు వచ్చారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న మైలార్ దేవుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హిందూ ఓట్ల ఏకీకరణ, విపక్షాల వైఫల్యమే బీజేపీ గెలుపుకు కారణం

హైదరాబాద్, మే 18 (ప్రభాత ఉదయం): హిందూ ఓట్లను ఏకీకృతం చేయడం వల్లే బీజేపీ దేశవ్యాప్తంగా ఎన్నికల్లో వరసగా గెలుస్తోందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇందుకు ప్రతిపక్షాల వైఫల్యం కూడా కారణమవుతుందని చెప్పారు. బీజేపీకి ఎంఐఎం బీ–టీమ్ అవునా..? అని ప్రశ్నించిన సమయంలో ఆదివారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తరుచుగా ప్రతిపక్షాలు ఎంఐఎంపై చేసే ఈ ఆరోపణలపై ఓవైసీ స్పందిస్తూ.. ఇది తనను నిందించడానికి, ముస్లింలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తన పార్టీ పట్ల ప్రతిపక్షాల ద్వేషం తప్ప మరొకటి కాదని అన్నారు. ప్రతిపక్ష వైఫల్యాల వల్ల బీజేపీ అధికారంలోకి వస్తుందని, దాదాపుగా 50 శాతం హిందూ ఓట్లను ఏకీకృతం చేయడం ద్వారా బీజేపీ ఎన్నికల్లో గెలుస్తుందని చెప్పారు. "మీరు నాపై ఎలా నిందలు వేస్తారు..? 2024 లోక్‌సభ ఎన్నికల్లో నేను హైదరాబాద్, ఔరంగాబాద్, కిషన్ గంజ్, మరికొన్ని స్థానాల్లో పోటీ చేస్తే, బీజేపీ 240 సీట్లు గెలిస్తే, నేను బాధ్యత వహిస్తానా..?" అని ఆయన అడిగారు. ప్రతిపక్ష పార్టీలు ముస్లిం ఓట్లను తేలికగా తీసుకుంటున్నాయని మరియు వారి నిజమైన ఆందోళనలను పెద్దగా పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రతీ వర్గానికి రాజకీయ నాయకత్వం కోరుకుంటున్న వారు, ముస్లింలకు మాత్రం ఉండకూడదని అనుకుంటున్నారని ప్రతిపక్షాలను విమర్శించారు. ముస్లింలు దాదాపుగా 15 శాతం ఉంటే, చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం 4 శాతం మాత్రమే అని చెప్పారు. "రాజకీయ పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంకులుగా చూడటం మానేసి, వారికి విద్యను అందించడానికి, వారికి న్యాయంగా వ్యవహరించడానికి మరియు వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి కృషి చేయాలి." అని కోరారు.



## పాకిస్తాన్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాది సైపుల్లా ఖలీద్ హతం



మొదటి పేజీ తరువాయి...

గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు.. దీంతో ఖలీద్ అక్కడికక్కడే చనిపోయాడు.. అబూ సైపుల్లా ఖలీద్ మలన్ ప్రాంత నివాసి, అతను చాలా కాలంగా కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నాడని అధికారులు తెలిపారు. భారత్‌లోని నాగ్‌పూర్, రాంపూర్, బెంగళూరు దాడుల్లో ఖలీద్ హస్తం ఉంది. ఫేక్ ఐడీతో నేపాల్‌లో తలదాచుకున్న సైపుల్లా ఖలీద్..ఇటీవలే సింధ్ ప్రావిన్స్‌కు మకాం మార్చాడు. పహల్గామ్‌లో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు భారత్‌లో చొరబడేందుకు సైపుల్లా సహకరించినట్టు గుర్తించారు పోలీసులు. ఆపరేషన్ సింధూర్ తర్వాత.. సైపుల్లా ఖలీద్‌కు భద్రత కల్పించింది పాకిస్తాన్ ప్రభుత్వం.. ఈ క్రమంలో అతన్ని కొందరు కాల్చి చంపడం కలకలం రేపింది.

కాగా.. కాశ్మీర్ జిహాద్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత, లష్కరే తోయిబా అతనికి ఘాజీ అబూ సైపుల్లా అనే బిరుదును ఇచ్చింది. అయితే, ఇటీవల ఆ సంస్థ అతన్ని అప్రమత్తం చేసిందని.. అతని కార్యకలాపాలను పరిమితం చేయాలని కూడా సూచించిందని సమాచారం.. అంతేకాకుండా అతనికి భద్రత కూడా కల్పించారు.. కానీ అతను మట్లి పట్టణంలోని తన ఇంటి నుండి బయటకు అడుగు పెట్టగానే.. కొందరు వ్యక్తులు అతని తల, ఛాతీపై కాల్చి హతమార్చారు..

**ఈ మూడు దాడుల వెనుక సైపుల్లా ప్రధాన సూత్రధారి..**

రాంపూర్ %జఫ్రాఖీ% శిబిరంపై దాడి%ా% 2001లో, ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లోని %జఫ్రాఖీ% గ్రూప్ సెంటర్‌పై ఉగ్రవాద దాడికి రజావుల్లా నిజామని ప్లాన్ చేశాడు. ఈ దాడిలో, ఉగ్రవాదులు కాల్పులు జరిపారు.. ఇందులో ఏడుగురు సైనికులు అమరులయ్యారు. తరువాత, ఈ దాడి ప్రణాళికకు సంబంధించి దర్యాప్తు సంస్థలు ముందుకు తెచ్చిన పేర్లలో అబూ సైపుల్లా అగ్రస్థానంలో ఉన్నాడు.

బెంగళూరులో వరుస పేలుళ్లు.. 2005లో బెంగళూరులో జరిగిన వరుస పేలుళ్లకు కూడా అబూ సైపుల్లా కుట్ర పన్నాడు. ఈ పేలుళ్లతో బెంగళూరు నగరం దద్దరిల్లింది. ఐటీ కంపెనీలు, ప్రభుత్వ సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది.

నాగ్‌పూర్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. 2006 సంవత్సరంలో, నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని పెద్ద దాడికి ప్రయత్నించారు. భద్రతా దళాలు దాడి చేసిన వారిని సకాలంలో హతమార్చినప్పటికీ, ఈ దాడి వెనుక కూడా అబూ సైపుల్లా సూత్రధారి అని దర్యాప్తులో స్పష్టమైంది.

## మిస్సైళ్ల వర్షం

మొదటి పేజీ తరువాయి...

ఇంకా అధికారికంగా ప్రక టించాల్సి ఉంది. ప్రతీకా రదాడులతో ఏడాదిన్నర కాలంగా మధ్య తూర్పు దేశాలు భగ్గుమం టోన్న విషయం తెలిసిందే. రోజుల తరబడి దాడులు ప్రతిదాడులు కొనసాగుతోన్నాయి. ఈ రీజియన్ చల్లారట్లేదు. ఇజ్రాయెల్, గాజా, లెబనాన్ రోజూ పరస్పర దాడులకు దిగుతోన్నాయి. గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ మిస్సైళ్లు, రాకెట్లను సంధిస్తూ వస్తోంది. ఈ దాడుల్లో ఈ రెండు గ్రూప్‌లకు చెందిన పెద్ద తలకాయలు తెగిపడ్డాయి. హసన్ నస్రల్లా, యాహ్యా సిన్వర్, ఇస్మాయిల్ హనియె, సమీ తాలెబ్ అబ్దల్లా, ఫతా షరీఫ్, మర్వాన్ ఇసా, ఇబ్రహిం వకీల్, అహ్మద్ వహ్బి.. వంటి సీనియర్ నాయకులు, కమాండర్లు హతం అయ్యారు. హషెమ్ షఫియొద్దీన్, హుస్సేన్ అలీ హజీమాను మట్టుపెట్టింది ఇజ్రాయెల్. దీనికి కారణాలు లేకపోలేదు. 2023 అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఇజ్రాయెల్‌పై భీకర దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. అప్పట్లో ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాలకు చెందిన పలువురిని అపహరించింది హమాస్. దీనికి ప్రతీకారాన్ని తీర్చుకుంటూ వచ్చింది ఇజ్రాయెల్. ఈ ఏడాది ద్వితీయార్థం నుంచీ క్రమం తప్పకుండా డ్రోన్ దాడులను నిర్వహించింది. హెజ్బొల్లా, హమాస్..ఈ రెండింటినీ ఏకకాలంలో మట్టుపెట్టింది. లెబనాన్, గాజాల్లో మొత్తంగా 1,300లకు పైగా ఆయా మిలిటెంట్ గ్రూపుల స్థావరాలపై ఈ దాడులు సాగించింది ఇజ్రాయెల్. బీకా వ్యాలీ,సిడాన్, మర్జయాన్, నబాటి, టయర్, జెజీన్, జెహ్రానీ జిల్లాలతో పాటు తూర్పు ప్రాంతంలోని జహ్లేయ్, బాల్బెక్, హెర్మెల్ వంటి ప్రాంతాలపై నిరంతరాయంగా దాడులు సాగుతోన్నాయి. ఈ దాడుల్లో హమాస్ చీఫ్ కమాండర్ మహ్మద్ సిన్వర్ మరణించినట్లు అల్ హదత్ తెలిపింది. గాజాలోని ఖాన్ యూనిస్ లో గల ఓ టన్నెల్ లో సిన్వర్ మృతదేహాన్ని గుర్తించారు. గత ఏడాది అక్టోబర్ లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హతమైన యాహ్యా సిన్వర్ తమ్ముడే ఈ మహ్మద్ సిన్వర్. యాహ్యా తరువాత హమాస్ చీఫ్ గా బాధ్యతలను స్వీకరించాడు. ఈ దాడుల్లో సిన్వర్‌తో పాటు రఫా బ్రిగేడ్ కమాండర్ మహ్మద్ షబానా కూడా మరణించారని అల్ హదత్ తెలిపింది. సిన్వర్ మరణవార్తను ఇజ్రాయెల్ ఇంకా అధికారికంగా ధృవీకరించ లేదు. హమాస్ గాజా చీఫ్ చనిపోయి ఉండవచ్చునడానికి ఆధారాలు ఉన్నాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ వెల్లడించినట్లు ది జెరూసలేం పోస్ట్ పేర్కొంది. కాగా– శనివారం అర్ధరాత్రి నుంచి గాజాపై వరుసగా మిస్సైల్ దాడులను సాగిస్తూ వస్తోంది ఇజ్రాయెల్. హమాస్ శిబిరాలను లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులను చేపట్టింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 103 మంది మరణించారు. వీరిలో సాధారణ పౌరులు అధికంగా ఉన్నట్లు చెబుతున్నారు.



## బంగ్లాదేశ్‌కు భారత్ షాక్

మొదటి పేజీ తరువాయి...

జవహర్‌లాల్ నెహ్రూ నౌకాశ్రయాల నుంచి మాత్రమే దేశంలోకి అనుమతిస్తారు. అయితే, బంగ్లాదేశ్ నుంచి దిగుమతి చేసుకునే చేపలు, ఎల్పీజీ, కంకర, వనస్పతికి ఈ ఆంక్షలు వర్తించవని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారత్ ద్వారా ఇతర దేశాలకు వెళ్లే వస్తువులకు కూడా ఆంక్షలు వర్తించవని పేర్కొంది. దాదాపు 93శాతం బంగ్లాదేశ్ ఎగుమతులు భారత్‌లోని ఈ మార్గాలనే ఉపయోగించుకుంటున్నాయి. తాజా కేంద్ర నిర్ణయంతో రెడీమేడ్ గార్మెంట్ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. భారత్‌కు ప్రతి ఏటా దాదాపు 740 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరుగుతాయని చెబుతున్నారు. మరోవైపు భారత సరిహద్దులోని సుందర్‌బన్స్‌లో జల మార్గంలో తేలియాడే సరిహద్దు గస్తీ కేంద్రాన్ని (బీఓపి) ఏర్పాటు చేశామని బంగ్లాదేశ్ సరిహద్దు రక్షక దళం (బీజీబీ) శనివారం తెలిపింది. ఢాకాకు నైరుతి దిక్కున 300 కిలోమీటర్ల దూరంలో రాయ్ మన్గోల్ నది, బోయెసింగ్ కాలువ కలిసే చోట ఈ బీఓపీ పహారా కాస్తుందని చెప్పింది. బోయెసింగ్ కాలువ ద్వారా మానవ అక్రమ రవాణా జరుగుతోందనీ, అటవీ ఉత్పత్తుల లూటీ, ఇతర సరిహద్దు నేరాలు కొనసాగుతున్నాయని బంగ్లా సీనియర్ అధికారి జహంగీర్ ఆలం చౌధరి వెల్లడించారు. ఈ అక్రమ కార్య కలాపాలు నిరోధించడానికి మూడో బీఓపీని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సుందరవనాల్లో మొట్టమొదటి బీఓపీని 2013లో, రెండోది 2017లో ఏర్పాటుచేశారు.




గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాద ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల ను రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి భరత్ నగర్ వద్ద పరామర్శించిన అనంతరం మాట్లాడుతున్న హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

# గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాద మృతుల్లో 10 మంది ఉప్పర్‌పల్లి భరత్ నగర్ వాసులే

**మృతుల కుటుంబాలను పరామర్శించిన హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిలు**

**సంఘటనపై పూర్తి విచారణ చేస్తామన్న మంత్రి శ్రీధర్ బాబు**

బుద్వేల్, మే 18 (ప్రభాత ఉదయం): గుల్జార్ హౌస్ కృష్ణా పెరల్స్ లో అగ్ని ప్రమాదం సంభవించి దుర్మరణం చెందిన 17 మంది రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి భరత్ నగర్ నివాసులని తెలిసింది. అగ్నిప్రమాదంలో మృతి చెందిన 10 మంది మృతదేహాలను ఆదివారం మధ్యాహ్నం భరత్ నగర్ కు తీసుకువచ్చారు . ఒక కుటుంబంలో మొత్తం సభ్యులు మరణించగా, మరో కుటుంబంలో నలుగురు మృతి చెందినట్లు తెలిసింది. మృతుల కుటుంబాలను హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డితో సి నారాయణ రెడ్డి తో కలిసి పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అగ్నిమాపక సిబ్బంది ఆలస్యంగా రావడం, పోలీసులు సరిగా స్పందించకపోవడం లాంటి విషయాలపై సమగ్రంగా దర్యాప్తు చేస్తామని తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి భరత్ నగర్ కు తీసుకు వచ్చిన మృతదేహాలలో ప్రహ్లాద్ మోడీ (70), మున్నీ మోడీ (70), వర్షా మోడీ (35), రాజేందర్ మోడీ (65), ఇరాజ్ మోడీ (2), అభిషేక్ మోడీ (31), సుమిత్ర మోడీ (60), హామీ (7), అనుయాన్ మోడీ (3), ఇద్దు మోడీ (4) లు ఉన్నారు.



ఆరాంఘర్ చౌరస్తా

## నేటి నుంచి ఆరాంఘర్ చౌరస్తా రైల్వే బ్రిడ్జి కింద నుంచి రాకపోకలు బంద్

రాజేంద్రనగర్, మే 18(ప్రభాత ఉదయం) : ఈ నెల 19 నుంచి ఆరాంఘర్ రైల్వే బ్రిడ్జి కింద నుంచి వాహనాల రాక పోకలు నిలిపి వేస్తున్నట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ తెలిపారు. దుర్గానగర్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వైపు వచ్చే వాహన దారులు, శివరాం పల్లి నుంచి దుర్గా నగర్ వైపు వెళ్ళే వాహన దారులు ఆ మార్గంలో వెళ్లవద్దన్నారు. చాంద్రాయణగుట్ట నుంచి వచ్చే వాహనదారులు దుర్గానగర్ వైపు కాకుండా కాటేధాన్ మీదుగా ఓల్డ్ కర్నూల్ రోడ్డు ద్వారా ప్రయాణించాలన్నారు. శివరాం పల్లి వైపు నుంచి ఆరాంఘర్ మీదుగా దుర్గా నగర్ వెళ్ళే వారు గగన్ పహాడ్ ఓల్డ్ కర్నూల్ రోడ్డులో ప్రయాణం చేయాలన్నారు. 15 రోజుల పాటు ఈ విధంగా ఉ ంటుందన్నారు. వాహన దారులు గమనించి సహకరించాలన్నారు.



## విజయనగరంలో విషాదం

**కారులో ఊపిరి ఆడక నలుగురు చిన్నారుల మృతి**

విజయనగరం రూరల్: విజయనగరం కంటోన్మెంట్ పరిధిలోని ద్వారపూడి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కారు లాక్ పడటంలో అందులో చిక్కుకున్న నలుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం నలుగురు చిన్నారులు ఆడుకునేందుకు బయటకు వెళ్లారు. ఎంతసేపైనా తిరిగి రాలేదు. వారి తల్లిదండ్రులు వెతికినా కనిపించలేదు. చివరికి స్థానిక మహిళా మండలి కార్యాలయం వద్ద ఆగి ఉన్న కారులో నలుగురు చిన్నారుల మృతదేహాలను అక్కడున్నవారు గుర్తించారు. సరదాగా ఆడుకునేందుకు కారులోపలికి వెళ్లిన తర్వాత.. లాక్ పడటంతో ఊపిరి ఆడక మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులను ఉదయ్ (8), చారుమతి (8), చరిష్మా (6), మనస్విగా గుర్తించారు. వీరిలో చారుమతి, చరిష్మా అక్కాచెల్లెళ్లు. ఒకేసారి నలుగురు పిల్లలు కన్నుమూయడంతో ద్వారపూడిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల మృతదేహాలను పట్టుకుని తల్లిదండ్రులు, బంధువులు రోధించడం ప్రతి ఒక్కరి హృదయాన్ని ద్రవింపజేస్తోంది.

### ఘనంగా ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్

# మేకల దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డి, పబ్లిషర్ మేకల వనితా రెడ్డి



మేకల దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాత్రికేయుల కుటుంబ సభ్యులు



సహచర పాత్రికేయులతో మేకల దామోదర్ రెడ్డి

బుద్వేల్, మే 18 (ప్రభాత ఉదయం) : ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్, హైదర్ గూడ వాస్తవ్యులు మేకల దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం సహచర పాత్రికేయుల కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేరళ లోని మునార్ లో గల మూన్ లైన్ హెూటల్ లో జరిగిన జన్మదిన వేడుకలలో పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, మెక్కొండ ప్రేమ్ రాజ్, బుడిగేల బాబు రావు, వర్కాల చందు, కోరని మహేష్, గద్దె యాదగిరి ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల దామోదర్ రెడ్డి, మేకల వనితా రెడ్డి ల చేత కేక్ కట్ చేయించారు.

**రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు గా....**


మేకల దామోదర్ రెడ్డి రాజేంద్రనగర్ జర్నలిస్టులు సంఘం అధ్యక్షుడుగా, ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మేకల దామోదర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, భగవంతుడు ఐస్టాశ్వర్యాలను ప్రసాదించాలన్నారు.



కేక్ కట్ చేస్తున్న మేకల దామోదర్ రెడ్డి




మున్నార్ దేవీ కులం ప్రాంతంలో తేయాకు తోటలు

మున్నార్ కుండాల డ్యామ్



మున్నార్ లోని బొటానికల్ గార్డెన్స్ లో రంగు రంగుల పూల మొక్కలు

# ప్రకృతి రమణీయతకు నిలువుటద్దం కేరళలోని మున్నార్



మున్నార్‌లో అప్పారెడ్డి గూడెం భీమయ్య కుటుంబ సభ్యులు




మున్నార్‌లో పాత్రికేయులు వర్కాల చందు కుటుంబ సభ్యులు




బుడిగెల బాబురావు కుటుంబ సభ్యులు



మున్నార్‌లో మెక్కొండ ప్రేమ్ రాజ్ కుటుంబ సభ్యులు



గద్దె యాదగిరి కుటుంబ సభ్యులు



మేకల దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు



బుడిగెల బాబూరావు కుటుంబ సభ్యులు



కోరని మహేష్ కుటుంబ సభ్యులు

**ఎత్తైన కొండలు.. లోయలు..**
**తేయాకు తోటలతో చూడ ముచ్చటైన ప్రాంతాలు**
**ఉదయం చలి.. మధ్యాహ్నం ఎండ**
**సాయంత్రం వర్షం ఇక్కడ ప్రత్యేకత**

బుద్వేల్, మే 18(ప్రభాత ఉదయం) : కేరళ అంటే పచ్చదనానికి పెట్టింది పేరు. అందమైన నగరం కేరళ అని చెప్పవచ్చు. కేరళలోని మున్నార్ ఆహ్లాదకరమైన వాతావరణానికి ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఎత్తైన కొండలు ...దట్టమైన చెట్లు... పచ్చని వాతావరణం... తేయాకు తోటలు , కొండలు లోయలు ఇక్కడ ప్రత్యేకం.

**ప్రత్యేకమైన వాతావరణం :**

మున్నార్ ప్రత్యేకమైన వాతావరణాన్ని సంతరించుకుంది . ఉదయం మంచుతో కూడిన చలిగాలులు... మధ్యాహ్నం ఎండ ...సాయంత్రం కాగానే వర్షం పడుతుండడం ఇక్కడి ప్రత్యేకత. మనసుకు ప్రశాంతత ఆహ్లాదాన్నిచ్చే మున్నార్ పరిసరాలను చూస్తుంటే ఎంతో ఆనందం వేస్తుంది.

**జర్నలిస్టు కుటుంబాలతో కలసి మున్నార్ సందర్శన :**

రాజేంద్ర నగర్ సర్కిల్ కు చెందిన జర్నలిస్టు మిత్రులు వారి కుటుంబ సభ్యులతో కలిసి కేరళ టూర్ కు వచ్చారు. మేకల దామోదర్ రెడ్డి, అప్పారెడ్డిగూడెం భీమయ్య, మెక్కొండ ప్రేమ్ రాజ్, బుడిగెల బాబూరావు, వర్కాల చందు, కోరని మహేష్, గద్దె యాదగిరి ల కుటుంబ సభ్యులు కేరళ, మున్నార్ టూర్ లో హుషారుగా పాల్గొన్నారు

## ప్రారంభానికి సిద్ధమైన వరంగల్ రైల్వే స్టేషన్‌ను

# సందర్శించిన బిజెపి నాయకులు

### ఈనెల 22న భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్న వరంగల్ రైల్వే స్టేషన్

### అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 25.41 కోట్ల నిధులతో అధునాతన సౌకర్యాలు



వరంగల్ మే 18, (ప్రభాత ఉదయం బ్యూరో) కేంద్ర ప్రభుత్వంఅమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 25.41 కోట్ల నిధులచే పునఃప్రారంభానికి సిద్ధమైన అధునాతన వరంగల్ రైల్వే స్టేషన్ భవనాన్ని ఈ నెల 22న భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వరంగల్ రైల్వే స్టేషన్ ని బిజెపి నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు సందర్శించడం జరిగింది. అనంతరం మీడియాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ తరహాలో అత్యాధునిక వసతులతో వరంగల్ రైల్వే స్టేషన్ లో విశాలమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎక్సలేటర్లు, లిఫ్టులు, ర్యాంపులు, ల్యాండ్ స్కేపింగ్, ఆధునిక ఆహారశాలలు, వాణిజ్య సముదాయాలు నిర్మించామన్నారు. అదేవిధంగా మౌలిక వసతులకు ప్రాధాన్యమిస్తూ అత్యాధునిక సౌకర్యాలతో మరుగుదొడ్లు సామాగ్రి భద్రపరచుకునే గదులు తాగునీరు ఏటీఎం సౌకర్యాలు కల్పించమన్నారు. అత్యాధునిక వసతి గదులు, ప్లాట్ ఫారాల మీద డిజిటల్ డిస్ప్లే బోర్డులు అందుబాటులో ఉన్నాయని, రైల్వే స్టేషన్ మొత్తం సీసీటీవీ పరిధిలో మెగా ఉంచడంతోపాటు పచ్చదనం, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కార్పోరేట్ తరహాలో ఏసీ వెయిటింగ్ హాల్స్ లాంటి వసతులతో ప్రయాణికులకు సేవలు అందించడం కోసం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 25.41 కోట్ల నిధులతో పునఃప్రారంభానికి సిద్ధమైనదని అన్నారు. 2014 -15లో రూ. 258 కోట్లుగా ఉన్న తెలంగాణ రైల్వే బడ్జెట్ కేటాయింపులను కేవలం 10 సంవత్సరాల వ్యవధిలోనే 20 రెట్లు పెంచి 2024- 25 నాటికి రూ.5,070 కోట్లకు చేర్చడం తెలంగాణలో రైల్వే అభివృద్ధి మీద మోదీ ప్రభుత్వానికి నిబద్ధతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఇంతవరకు ఎలాంటి రైలు సౌకర్యం లేని మెదక్, సిద్ధిపేట లాంటి ప్రాంతాలకు కూడా కేంద్రం కొత్తగా రైలు సౌకర్యం అందుబాటులోకి తెచ్చిందని ఆదాయపరంగా అనుకూలంగా కాకపోయినా మల్లన్న భక్తుల కోసం కొమరవెల్లిలో నూతన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టేషన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన కార్యక్రమానికి కూడా ఘనంగా నిర్వహించుకున్నామని రవికుమార్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైల్వేలలో అపూర్వమైన రీతిలో అభివృద్ధి సాధించడానికి మరింతగా కృషి చేస్తామని రాష్ట్రంలో రైల్వే రూపు రేఖలను సమూలంగా మార్చివేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్ కుమార్, మాచర్ల దీన్ దయాల్, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, శ్రీరంగం సాగర్, ప్రచార కార్యదర్శి బైరి శ్యామ్, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు బైరి మురళికృష్ణ, గోగికర్ అనిల్ కుమార్ బిజెపి జిల్లా నాయకులు వివిధ మోర్చా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులకు అండగా

# జిల్లా యంత్రాంగం

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 18(ప్రభాత ఉదయం) జిల్లా యంత్రాంగం రైతులకు అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఆదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యాసంగి 2024-25 కాలానికి సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 59 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, గత రబీ సీజన్ తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ 2,500 టైమ్స్ దిగుబడి పెరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం సేకరణ, తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అకాల వర్షం వల్ల ధాన్యం తడిసినప్పటికిని రైతులు అధైర్య పడవద్దని, చివరి గింజ కొనేంత వరకు కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో డిప్యూటీ తహశీల్దార్లు, ఏ పి ఎం లు అప్రమత్తంగా ఉన్నారని, కర్ణాటక సరిహద్దులలో గల కేటి దొడ్డి, మైలార్ గడ్డ, నందిన్నె గ్రామాల వద్ద గల కొనుగోలు కేంద్రాలలో ఉన్న ప్రతి ధాన్యం కుప్పను క్షుణ్ణంగా పరిశీలించిన పిదపనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కర్ణాటక సరిహద్దుల గుండా జిల్లాలో అక్రమంగా ధాన్యం ప్రవేశించకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## చిత్తూరు జిల్లాలో

# తీవ్ర విషాదం

### నీటి గుంతలో పడి ముగ్గురు చిన్నారులు మృతి!



చిత్తూరు, మే18(ప్రభాత ఉదయం) ఆడుకుంటూ నీటి గుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. కుప్పం మండలం దేవరాజపురానికి చెందిన ముగ్గురు చిన్నారులు గౌతమి(7), షాలిని(6), అశ్విన్(7) వారు నివసిస్తున్న ఇంటి సమీపంలో ఆడుకుంటూ ఉన్నారు. అయితే ఆ పక్కనే ఇంటి నిర్మాణం కోసం తీసిన ఓ పునాధి ఉంది. అయితే గత కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో వర్షాలు కురవడంతో ఆ పునాధి గుంతలోకి భారీగా నీరు చేరాయి. ఈ క్రమంలో దాని పక్కనే ఆడుకుంటున్న చిన్నారులు ప్రమాదవశాత్తు ఆ నీటి గుంతలో పడిపోయారు. ఉపిరిరాకడ నీటిలోనే మునిగి ప్రాణాలు విడిచారు. ఇక గుంతలో చిన్నారులను గమనించిన స్థానికులను వారిని హాస్పిటల్‌కు తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నారులు మృతి చెందినట్టు తెలిపారు. దీంతో ఆ ముగ్గురు చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తమ పిల్లలు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇక ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఒకే రోజు ముగ్గురు చిన్నారుల మృతితో దేవరాజపురంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా విజయనగరంలో కూడా ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. ద్వారపూడి గ్రామానికి చెందిన నలుగురు చిన్నారులు కారులో ఆడుకుంటూ ఉండగా లాక్ పడి ఊపిరాడక మృతి చెందారు. ఇలా రాష్ట్రంలో ఒకే రోజు వరుస విషాదాలు నెలకొనడం తీవ్ర కలకలం రేపుతోంది. ఒకే రోజు ఏడుగురు చిన్నారులు మృతి చెందడం రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని నింపింది.



## నాయిని టీ-10 క్రికెట్ లీగ్‌ను ప్రారంభించిన

## వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి

### క్రికెట్ ఆడి సందడి చేసిన ఎంపీ కడియం కావ్య

### బ్యాడ్ పట్టిన ఎంపీ బౌలింగ్ వేసిన సీఎం సలహాదారు

వరంగల్ మే 18, (ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ నగరంలోని హన్మకొండ ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల గ్రౌండ్స్ లో విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాయిని టీ-10 క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా .కడియం కావ్య మ్యాచ్ను ప్రారంభించి క్రీడాకారులతో పరిచయం చేసుకుని కాసేపు సరదాగా క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , కె. ఆర్ నాగరాజు , రాంచందర్‌నాయక్ , మేయర్ గుండు సుధారాణి , ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నదిని తోడేస్తున్న ఇసుకాసురులు

### కృష్ణానదిలో నుంచి పడవల్లో తెచ్చి నదీ తీరాన డంప్

### అక్కడి నుంచి ట్రాక్టర్లలో లోడు చేసి ఇతర ప్రాంతాలకు

### ట్రక్కు రూ.6 వేల నుంచి రూ.7 వేలకు విక్రయాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే18(ప్రభాత ఉదయం) కొందరుఇసుకాసరుల కృష్ణానది గర్భం నుంచి పడవల్లో ఇసుక తోడి ద్వారా బయటకు చేరవేసి ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు రూ.5వేల నుంచి 7 వేలకు విక్రయాలు సాగిస్తున్నారు. ధరూర్ మండలంలో నెట్టెంపాడు గ్రామ శివారులో గల కృష్ణానదీ తీరాన ఉన్న పుష్కర ఘాట్ వద్ద పట్టపగలే అక్రమ ఇసుక రవాణ జరుగుతోంది. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లాలోని నారదగడ్డ, తెలంగాణలోని నెట్టెంపాడు గ్రామాల మద్యన ఉన్న కృష్ణానదీలో పట్టపగలే ఇసుకను తోడేస్తున్నారు. తోడేసిన ఇసుకను అక్రమార్కులు పడవలో నింపుకొని నెట్టెంపాడు శివారులోగల నదీ తీరాన ఉన్న పుష్కర ఘాట్ వద్ద డంపు చేస్తున్నారు. అక్కడి నుంచి ఇసుకను ట్రాక్టర్ ల ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. నెట్టెంపాడు, బూడిదపాడు గ్రామాల కృష్ణానదీ తీరాన అంచున సుమారు 20 వరకు పడవలు(చిన్న పాటి స్టీమర్ లు) ఉన్నాయి. కృష్ణానదీ మద్యలో ఉన్న నారదగడ్డ స్వామి దేవాలయం స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తుల కొరకు ఈ మరపడవలు ఏర్పాటు చేశారు. భక్తులు రద్దీ లేని సమయంలో నెట్టెంపాడుకు చెందిన ఇసుకాసురులు కృష్ణానదీ మద్య భాగంలో అనువైన ప్రాంతంలో ఇసుకను తోడేస్తూ తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇలా ప్రత్యేక మర పడవలు ఏర్పాటు చేసుకొని నదీ గర్భాన్నీ తోడి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అంతే కాకుండా కర్ణాటకలోని కృష్ణానదీ తీరాన ఉన్న కుర్మిగడ్డ, బూడిదపాడులో గ్రామాలలో ఇసుకను తోడేసి మరపడవలో నింపుకొని యేటి మార్గాన్న అక్రమ రవాణ చేస్తున్నారు. ఇలా పడవల ద్వారా అక్రమ ఇసుకను రవాణ చేసి ట్రాక్టర్ ల ద్వారా నెట్టెంపాడు, ద్యాగర్ దొడ్డి, నీళ్లహళ్లి, పాతపాలెం, ఈర్లబండ తదితర ప్రాంతాలకు ట్రాక్టర్ ల ద్వారా ఇసుక తరలించి విక్రయిస్తున్నారు. వరద సమయంలో నదీలో ప్రజల రవాణ కొరకు ఏర్పాటు చేసి పడవలు అక్రమ ఇసుక రవాణకు వినియోగిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. రెవెన్యూ, పోలీసుల దృష్టికి పడవల ద్వారా ఇసుక అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం ఇచ్చినా కనీసం నిలు వరించే ప్రయత్నాలు చేయలేదని తెలుస్తోంది అక్రమ ఇసుక రవాణను అడ్డుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



## హనుమాన్ దీక్షలు

# ఎంతో కఠినమైనవి

### పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి

కూకట్‌పల్లి,మే 18 (ప్రభాత ఉదయం) పవిత్రమైన హనుమాన్ దీక్షలు ఎంతో కఠినమైనవని పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. హనుమాన్ మండల, అర్థ మండల, పావు మండల హనుమాన్ దీక్ష ఆచరించిన స్వాముల్లో పాపిరెడ్డి నగర్ కు చెందిన బోకూరి చంద్రారెడ్డి స్వామి, వి.వేణు స్వాములు ఆదివారం పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం నుంచి తాడు బంద్ వీరాంజనేయ స్వామి ఆలయానికి పాదయాత్ర గా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి, ఆలయ అర్చకులు రమేష్ పంతులు హజాయ్ జెండా ఊపి పాదయాత్ర ను ప్రారంభించారు. కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు

కూకట్‌పల్లి,మే 18 (ప్రభాత ఉదయం) శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు దేవాదయ శాఖ పరిధిలోని శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లిని ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ పండితులు శ్రీ శ్రీనివాస్ నూతన కమిటీ సభ్యులకు స్వాగతం పలికి కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్), మేకల సుదర్శన్, తీగల కృష్ణారావు, చెదురువల్లి శ్రీనివాస్ రావు, చేరుకుల రాజు యాదవ్, అరిగే శ్రీనివాస్, గొండ్లలా రవీందర్ గౌడ్, ముసలి బాలరాజ్, అంకెనపల్లి రాము, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషుపాక నాగమణి పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి సలహాదారు, ఎమ్మెల్యే లు

వరంగల్ మే 18, ( ప్రభాత ఉదయం బ్యూరో) ఉమ్మడివరం జిల్లా భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్క విజయ్ కుమార్ కుమారుడు శ్రీకర్ గౌడ్ - సౌమ్య ల వివాహ వేడుక వరంగల్ నగరంలోనీ భీమారం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్ లో నూతన వధూవరులను ముఖ్యమంత్రి సలహాదారు వెం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ , వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు , వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - రాజేశ్వర్ రావు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌యూ, జామియా బాటలో

# ఐఐటీ బాంబే

### టర్కీ యూనివర్సిటీతో ఒప్పందాలు నిలిపివేత




ముంబై: దేశ రాజధాని ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యూ), జామియా మిలియా ఇస్లామియా బాటను ఐఐటీ బాంబే కి సంబంధించిన ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితి కారణంగా, తదుపరి నోటీసు వచ్చే వరకు టర్కిష్ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలను ఐఐటీ బాంబే నిలిపివేస్తోంది' అని ఎక్స్‌లో పేర్కొంది. పంజాబ్‌లోని చండీగఢ్ యూనివర్సిటీ కూడా ఇలాంటి నిర్ణయం తీసుకున్నది. కాగా, జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన సైనిక చర్యలను టర్కీ వ్యతిరేకించింది. పైగా పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ఇచ్చింది. అంతేగాక టర్కీ అందజేసిన డ్రోన్లను భారత్‌పైకి పాకిస్థాన్ ప్రయోగించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు మద్దతిచ్చిన టర్కీపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. బాయ్‌కాట్ టర్కీ పేరుతో ఆ దేశ వస్తువులను వ్యాపారులు బహిష్కరించారు. అలాగే ట్రావెల్ ఏజెన్సీలు కూడా టర్కీతోపాటు అజర్‌బైజాన్‌కు టూర్ ప్యాకేజీలు నిలిపివేశాయి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608